www.jananinadam.com Follow :
RNI NO:TGTEL/25/A0870
# జన నినాదం
ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం
తెలుగు దినప్రతిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 08 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | గురు వారం 12-06- 2025 | ➤ పేజీలు : 10 | ➤ వెల : రూ.5.00



## 3,000 వాహనాలున్న ఓడలో
# అగ్ని ప్రమాదం

అలాస్కా : 3,000 కంటే ఎక్కువ వాహనాలతో వెళు న్న భారీ కార్గో షిప్ సముద్రం మధ్యలో మంటలు చెలరేగాయి. లండన్‌కు చెందిన జోడియాక్ మారిటైమ్ కంపెనీకి చెందిన మార్నింగ్ మిడాస్ అనే ఓడ అమెరికాలోని అలాస్కా తీరం లో మంటల్లో చిక్కుకుంది. 800 ఎలక్ట్రిక్ వాహనాలతో సహా 3,048 వాహనాలు షిప్ లో ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్న డాక్‌లో మొదట మంటలు చెలరేగాయి. లైబీరియన్ జెండా ఉన్న ఓడ మే 26న చైనాలోని యాంటై నుండి మెక్సికోకు ప్రయాణిస్తోంది. ఓడలోని 22 మంది సిబ్బందిని రక్షించారు. మార్నింగ్ మిడాస్ అనేది రో-రో కార్గో షిప్. గత దశాబ్దంలో ఇటువంటి ఓడలపై 13సార్లు పెద్దఎత్తున మంటలు సంభవించాయి. ఈ సంవత్సరం రో-రో షిప్‌లో ఇది మూడవ తీవ్రమైన అగ్నిప్రమాదం. 2022లో 4,000 లగ్జరీ కార్లతో వెళ్తున్న ఓడ పోర్చుగీస్ తీరంలో అగ్నిప్రమాదానికి గురైంది.

## పాత మంత్రుల శాఖలలో
# మార్పులుండవ్

- నా వద్ద శాఖలనే కొత్త మంత్రులకు కేటాయిస్తా
- కెసిఆర్ తో సహా ఆ కుటుంబ అంతా నా శత్రువులే
- తాను కాంగ్రెస్ లోఉండగా వారందరికి హస్తం పార్టీలోకి నో ఎంట్రీ
- తెలంగాణకు అన్యాయం చేస్తున్నది కిషన్ రెడ్డే
- కెటిఆర్ సూచనతోనే మెట్రోకు కిషన్ అడ్డుపుల్ల
- ఢిల్లీ లో మీడియాతో చిట్ చాట్ లో రేవంత్ రెడ్డి



2వ పేజీలో...

న్యూ ఢిల్లీ :కొత్త మంత్రులకు తన వద్ద ఉన్న శాఖలనే కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.. పాత మంత్రుల శాఖల్లో ఎటువంటి మార్పులు ఉండవని ఆయన సంకేతాలు ఇచ్చారు.. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఇవాళ తన పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు బయల్దేరే ముందు ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరిగిన మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని, కొత్త మంత్రులకు శాఖల కేటాయిం పుల అంశం ప్రస్తావనకు రాలేదన్నా రు. హైదరాబాద్‌కు వచ్చాక అందరి తో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామన్నారు. తాను ఢిల్లీకి వచ్చింది కర్ణాటకలో కులగణన అంశంపై అధిష్టానంతో చర్చించేందుకేనని చెప్పారు. తెలంగాణలో కులగణన నిర్వహణ అంశాన్ని పార్టీ పెద్దలతో చర్చించినట్లు స్పష్టం చేశారు. అయితే పాత మంత్రుల శాఖలను మార్పు చేసే అవకాశం లేదన్నారు. తన వద్ద ఉన్న హోం, మున్సిపల్, క్రీడలు, విద్య తో పాటు 11 శాఖలలోని కొన్నింటికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు.



## కేబినేట్ నిర్ణయం మేరకే
# కాళేశ్వరం

2వ పేజీలో...

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

## కాళేశ్వరంతో కరువును తరిమిన
# నేత

హైదరాబాద్,జూన్11: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మిడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం..



- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



## మంగ్లీ బర్త్‌డే పార్టీలో
# విదేశీ మద్యం, గంజాయి

### రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి గాయని మంగ్లీపై కేసు నమోదు

రంగారెడ్డి,జూన్11 :సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు.



## బడిగంటలు మోగే వేళ..
# సమస్యల గుదిబండ !

2వ పేజీలో...

హైదరాబాద్,: నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతు న్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి.



# బడిగంటలు మోగే వేళ..సమస్యల గుదిబండ !



ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన

**మొదటిపేజీ తరువాయి...**

ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

## రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

**మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు**

**పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్**

నల్గొండ,జూన్11 : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకే స్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ–వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు– మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జిగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు– సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు– కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు– కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

## పాత మంత్రుల శాఖలలో మార్పులుండవ్

**మొదటిపేజీ తరువాయి...**

బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్‌లో ఎంట్రీ లేదు..: కేసీఆర్ కుటుంబ సభ్యులే తెలంగాణకు శత్రువులు అని సీఎం రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు. తానున్నంత వరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ రౌడీ సినిమాలో బాషా గ్యాంగ్ మాదిరిగా బీఆర్ఎస్ నేతల పంచాయతీ ఉందని విమర్శించారు. మీడియా దృష్టిని తమవైపు తిప్పుకునేందుకు బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కిషన్‌రెడ్డి ఒక్కటేనన్నారు. 2–3 రోజుల్లో కాళేశ్వరంపై మీడియాతో మాట్లాడుతానని, ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలక డాక్యుమెంట్లు బయటపెడతానని చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్నది కిషన్ రెడ్డి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ప్రాజెక్టులను అడ్డుకుంటున్నదని ఆయనేనని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాష్ట్రానికి ఆయన ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని, కేబినెట్ మంత్రిగా తెలంగాణ అంశాలపై తనతో కిషన్‌రెడ్డి ఒక్క రివ్యూ కూడా జరపలేదన్నారు. మెట్రో విస్తరణ కేటీఆర్‌కు ఇష్టం లేదని అంటూ దీని కారణంగానే కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని విమర్శించారు.

### హోంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ఆదిక ప్రదాన్యత....

### ఎం మహేష్ కుమార్ కమాండెంట్ హోమ్ గార్డ్స్

తిరుపతి: హోంగార్డ్ యూనిట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా హోంగార్డ్ ల కవాతును కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పర్యవేక్షించి దర్బార్ నిర్వహించారు. వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా ప్రదర్శన చేసిన హోంగార్డులను అభినందించారు. అనంతరం హోంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ హోంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ ఎంతగానో కృషి చేస్తున్నారని, కావున ప్రతి ఒక్కరూ దురలవాట్లకు దూరంగా వుండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ డిఎస్పి కే.జే.యం. చిరంజీవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, పోతురాజు రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి మరియు తిరుపతి శ్రీకాళహస్తి గూడూరు సబ్ డివిజన్ హోంగార్డ్స్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

**మొదటిపేజీ తరువాయి...**

రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.


## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

**మొదటిపేజీ తరువాయి...**

వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

## విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి

**యశోదాలో పల్లాకు కెసిఆర్ పరామర్శ**



హైదరాబాద్,జూన్11: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీ ఆర్‌తో పాటు– మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటా హుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్,జూన్11 : క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు– కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్లుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు–, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# పిల్లల సంక్షేమం కోసం "అమ్మ మాట - అంగన్వాడీ బాట"

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 11:** పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం "అమ్మ మాట- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారంమండలం బూరుగుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి కల్పన, తహశిల్దార్ సదానందంతో కలిసి ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల సంక్షేమం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తమ సమీపంలో అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల వయస్సులకు అనుగుణంగా అవసరమైన



టీకాలు అందించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు వ్యాయామం అలవాటు చేయాలని, గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు బాల్యం నుండి ఆంగ్లము, తెలుగు, హిందీ బాషలు తెలుసుకునేలా అంగన్వాడీ టీచర్లు ఆటలు, పాటలు, కథలను బోధించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను



వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, వసతిగృహాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పున:ప్రారంభం అవుతున్న దృష్ట్యా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాఠశాలలను సిద్ధం చేయాలని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేలా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, మండల విద్యాధికారి గోపాల్‌రావు, సి.డి.పి.ఓ. మనోరమ,ఎ.సి.డి.పి.ఓ. శ్రావణి,సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం




ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 12న నిర్వహిస్తారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది.అన్ని వయస్సుల బాల కార్మికులకు నాణ్యతతో కూడిన ఉచిత విద్యను అందజేయడం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలకార్మికులను గర్తించి, వారికి అన్ని వసతులను కల్పించి సంపూర్ణ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం. ప్రతి సంవత్సరం జూన్ 12న, బాల కార్మికుల దుస్థితిని హైలైట్ చేసి వారికి ఏమి సహాయం చేయవచ్చో చర్చించేందుకు ప్రపంచవ్యా ప్తంగా వున్న ప్రభుత్వాలు, యజమానులు, కార్మికుల సంస్థలు, పౌర సమాజం, అలాగే లక్షలాది ప్రజలను ఏకవేదిక మీదికి తెస్తుంది.

# ఈనెల 12న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 11:** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 12వ తేదీన జిల్లాలోని లక్షెట్టిపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్‌రావు, ఆదిలాబాద్ టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. కార్యనిర్వాహక అభియంత ఎ.అశోక్ కుమార్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., ఎస్.డి.ఎఫ్. నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు సకాల సదుపాయాల నడుమ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు



/ అధ్యాపకులచే గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికిషన్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు దిలీప్‌కుమార్, శ్రీనివాస్ దేశ్ పాండే, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు భూములపై అటవీ శాఖ దౌర్జన్యాలు మానుకోవాలి

### సిఐటియు మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి11:** సాగ భూముల పోయి అటవీ శాఖ దౌర్జన్యాలు మానుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ కూటికల ఆనందరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.రోజు రోజుకు రైతులపైన అటవీ శాఖ అధికారుల దౌర్జన్యలు పెరుగుతున్నాయని ఆరోపించారు.రైతులపై ఫారెస్ట్ శాఖను ఉసిగొల్పి సంబరపడుతున్న బీజేపీ,మోడీ ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయానికి అడ్డువస్తే పోరాటం తప్పద న్నారు.తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపైన అటవీశాఖ అధికారుల వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.అటవీ భూములంటు సాగు భూములపై ఆధారపడి జీవిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం, ట్రాక్టర్లను గుంజుకపోవడం,రైతులనుబలవంతంగా వెళ్లగొట్టి



దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. రైతులపై కొనసాగిస్తున్న అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

### సుగుణక్కను సన్మానించిన కాలనీవాసులు



**జననినాదం,జైనూర్,జూన్11:** మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలు తెలిపిన సమస్యల ప్రకారంగా కాలనీలో సీసీ రోడ్లు మురికి కాలువలు నీటి సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరిస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ హామీ ఇచ్చారు. ఆమె బుధవారం మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీ సందర్శించగా కాలనీవాసులు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. సుగుణక్కకు టిపిసిసిరాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియామకం కావడంతో కాలనీవాసులు శాలువాతో సన్మానం చేశారు.

### పార్టీ కార్యాలయంలో సుగుణక్కకు సన్మానం

టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా నియమకమైన ఆత్రం సుగుణక్క బుధవారం మండలంలో పర్యటించడంతో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం సుగుణక్కకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేకు, నాయకులు బాబు పతాన్, ఇస్మాయిల్, ఆజ్జు లాలా, కొటేశ్, అన్న బహుసాటే కొమురం భీం జిల్లా అధ్యక్షులు మావాలే దత్త, మహిళా నాయకురాలు ముద్రికాబాయి, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో ఇండ్లపై పడిన చెట్టు

### తప్పిన పెను ప్రమాదం

### పరామర్శించిన చైర్మన్ అధికారులు

**జననినాదం,సిర్పూర్(యు)11:** మండలంలోని మహాగం, అలీగూడ గ్రామంలో మంగళవారం రాత్రి. భారీ ఈదురుగాలలతో పెందూర్ కుటుంబాలకు చెందిన మూడు ఇండ్ల పై వృక్ష చింతచెట్టు విరిగి పడిందని గ్రామస్తులు తెలిపారు. ఈదురుగాలులతో కుడిన వర్షాం కురిసింది. ఈదురుగాలులు బలంగా విచడంతో అలీగూడ గ్రామనికి చేందిన పెందొార్ లక్ష్మన్ ఇంటిపైతోపాటు పశువుల కోటంపై పడింది. అదే విధంగా పెందొార్ భగవంత్‌రావు పై చెట్టు పాక్షికంగా పడింది. రాత్రి సమయం కావడంతో పెందొార్ లక్ష్మన్ కుటుంబా సభ్యులు ఇంట్లలో ఉండగా పెందొార్ విజయలక్ష్మి కిగాయలు అయిన్నట్లు తెలిపారు. వెంటనే జైనూర్ ఆస్పత్రికి తరలించగా అక్కడ నుంచి ఉట్నూర్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు. జైనూర్ మార్కెట్ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్‌రావు. మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు.ఎ స్సై రామకృష్ణా, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, సర్పంచ్ ఆత్రం పద్మాబాయిరాజేశ్వర్ సంఘటన స్థలంను వివరాలు ఆడిగి తెలుసుకున్నారు. అదే విధంగా తహసిల్దార్ రాటోడ్ ప్రహ్లాద్, ఆర్ఐ నవీన్ లునష్టంపై అంచాన వేశారు. గాయలపలైన కూటింబికుల






ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకొనిబాధిత కుటుంబాలను అదుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతులు నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తపడాలి : ఎస్సై రవికుమార్

**జననినాదం,జైనూర్,జూన్11:** రైతులు నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తలు పడాలని నకిలీ విత్తనాలు నాటి మోసపోవద్దని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని తెలిస్తే సమాచారం ఇవ్వాలని జైనూర్ ఎస్సై రవికుమార్ అన్నారు. ఆయన బుధవారం జైనూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జైనూర్ ఏస్ ఐ రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు నాటకుండా జాగ్రత్త పాటించాలని, యువకులు మద్యానికి బానిస అవుతున్నారని చెడు అలవాట్లకు బాని అవుతున్నారని మన జీవితాన్ని మనం పాడు చేసుకోవద్దని యువత మంచి మార్గంలో నడవాలని ఎస్సై అవగాహన కల్పించారు. మీ పిల్లలకు బడికి పంపాలని మంచి విద్య చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు.



ఎవరు కూడ అనుమతి లేని గడ్డి మందు వాడవద్దని రైతులకు కోరారు. అనుమతి లేని గడ్డి మందులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ వైజునాథ్, జగన్నాథ్ రావు, నాయకులు సుదర్శన్,మహేష్, లతిబ్, రఘునాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్

### బడి బాట లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

జననినాదం,జైనూర్,జూన్11: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి పాలోన్న సుగుణక్క విద్యార్థులకు




పలకలు, చాక్లెట్లు, అరటి పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నిహాస్టళ్లలోవిద్యార్థులందరికీ కామన్ డైట్ మెనూను అమలు చేస్తుందని, గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలకు వసతి సౌకర్యం, భవన నిర్మాణాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు షేక్ ముఖీద్, మార్ల వాయి తాజా మాజీ సర్పంచ్ కనక ప్రతిభ,మండలం నాయకులు..మండాడి లింగు, కనక గంగారాం,ప్రకాష్,అజ్జు లాల, గోపీచంద్,దౌలత్‌రావ్, సిదేశ్వర్,ఉపాధ్యాయులు కనక సోనేరావ్,మండడి సోనేరావ్, ఆడ సెద్మారావ్, కనక వెంకటేశ్వర్ రావ్, ఆత్రం మాణిక్‌రావ్,గ్రామ పటేల్ భగవంత్ రావ్,దేవారి కనక కొద్దు, హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు జుగ్నక్ ధర్మేందర్,అకోష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది11:** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే –ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని



విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని కోరారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టియుడబ్ల్యూజే నాయకుడు నగరారే తారు తదితరులు పాల్గొన్నారు.

# దండా చేస్తూ దొరికిన ఎమ్మెల్యే

వరంగల్ జూన్ 11,: నేటి కాలంలో ఏ విషయమైనా సరే వెంటనే బయటికి వస్తోంది. ముఖ్యంగా ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రతి విషయం క్షణంలోనే బయటికి తెలుస్తోంది.. అలాంటి విషయమే ఇది కూడా. కాకపోతే ఇప్పుడు అధికారానికి దూరంగా ఉన్న భారత రాష్ట్ర సమితి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్ లో ఈ వీడియో కనిపిస్తోంది.. ఇంతకీ ఆ వీడియోలో ఉన్న వ్యక్తి ఎవరు? ఆయన చేసిన వ్యవహారం ఏంటి?అధికారానికి దూరం కావడం.. పార్లమెంటు ఎన్నికల్లో సున్నాకు పరిమితం కావడంతో భారత రాష్ట్ర సమితి.. మళ్లీ తెలంగాణలో అధికారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో మరింత బలోపేతం అవ్వడానికి విపరీతంగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ట్విట్టర్లో రకరకాల హ్యాండిల్స్ ను ఏర్పాటు చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన చిన్న లోపాన్ని సైతం భూతద్దంలో పెట్టి చూపిస్తోంది. అంతేకాదు 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలన కాలంలో తెలంగాణ ఇలా ఉండేదా అంటూ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేస్తోంది. ఇక ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా గట్టిగానే బదులిస్తోంది. మొత్తంగా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్ మధ్య యుద్ధం జోరుగానే సాగుతోంది..ఇక తాజాగా భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే ఒక సోషల్ మీడియా హ్యాండిల్ లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఒక ఎమ్మెల్యే వీడియో పోస్ట్ అయింది.. ఆ వీడియోలో ఏం ప్రస్తావించారంటే..” కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల వసూళ్ల దందా.. లిక్కర్ సిండికేట్ నిర్వాహకుల నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మామూళ్ల వసూలు.. వైన్స్ యజమానులతో ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్న మందుల సామెల్. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టాను. రికవరీ కావాల్సిందే. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో? లేదో? తెలియదు. రోజుకు లక్ష ఖర్చు వస్తుంది. డీజిల్ కు కూడా డబ్బులు లేవు. ప్రభుత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు. మీరు ఇచ్చే మామూలు నాకు టీ ఖర్చులకు కూడా సరిపోవు. నా మాట వినని వాని సంగతి చూస్తా” అంటూ సామెల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారని ఆ ట్విట్టర్ హ్యాండిల్ లో ప్రస్తావించారు..ఇక ఈ వీడియో పోస్ట్ చేసిన తర్వాత గులాబీ పార్టీ అనుకూల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తుండగా? కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు..” మీరు అధికారంలో ఉన్నప్పుడు మాత్రం ఇలా చేయలేదా.. అడ్డగోలుగా దోచుకోలేదా.. అసలు ఇలాంటి వ్యవహారాలు మొదలైందే మీతోనే కదా.. మీ పరిపాలన కాలంలో వైన్ షాప్ నిర్వాహకులతో అడ్డగోలుగా వ్యవహరించలేదా.. ఇష్టానుసారంగా దండుకోలేదా.. లంచాలు వసూలు చేసి నరకం చూపించలేదా.. ఇవాళ మీరేదో శుద్ధ పూసలు అయినట్టు చెబుతున్నారు అంటూ” కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు.

ఈ వీడియో సోషల్ మీడియాలో పెను దుమారాన్ని రేపుతోంది? కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా అవినీతి చేస్తున్నారంటూ సోషల్ మీడియా నెటిజన్లు మండిపడుతున్నారు. మరికొందరైతే ఇలాంటి వాళ్లకు అధికారం ఇచ్చి తెలంగాణ ప్రజలు తప్పు చేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే ఎన్నికల్లో పెట్టిన ఖర్చు రికవరీ చేసుకోకపోతే ఎలా అంటూ ఇంకొందరు పేర్కొంటున్నారు.. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? తుంగతుర్తి ఎమ్మెల్యే ఎలాంటి సమాధానం చెబుతారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.

# తెలంగాణ రాష్ట్రంలో కురుమ గొల్ల లకు తీవ్ర అన్యాయం..

## కురుమ గొల్ల గొర్రెల పెంపకం సహకార సంఘం సెక్రటరీ కొమ్ము నరేష్...

జమ్మికుంట జూన్ 11: తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీఠం వేస్తున్నాం అని చెప్పున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడానికి తప్ప బీసీలకు మాత్రం ఎటువంటి న్యాయం చేయడం లేదని దానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంత్రి పదవి కేటాయించకపోవడమే కారణమని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండవ బీసీ సామాజిక వర్గం కురుమ గొల్ల కులం అలాంటి కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని ఒక ప్రకటనలో జమ్మికుంట కురుమ గొల్ల గొర్రెల పెంపకం దారుల సహకార సంగం సెక్రెటరీ కొమ్ము నరేష్, తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిఆర్ఎస్, పార్టీ రాష్ట్ర సమితి కెసిఆర్ అధికారంలో ఉన్న రోజున కురుమలకు గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి గొర్లను యూనిట్లు కేటాయించి ఒక నూతన ఉరవడికి శ్రీకారం చుట్టిందని అలాంటి కుర్మలకు విడుతల వారీగా రావాల్సిన గొర్ల యూనిట్ల స్కీముని ఇవ్వకపోవడమే కాకుండా ఈరోజు మంత్రి పదవి కేటాయించకపోవడం కూడా కురుమలపై గొల్లలపై ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి చర్య అని చెప్పవచ్చు అన్నారు కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకొని ఒక మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు .లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా కురుమ గొల్ల, బిడ్డలు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో కురుమ గొల్ల బిడ్డల కులం ద్వారా నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జింకిరి రమేష్,తనుగుల రాకేష్, నీలం సిద్దు, లు పాల్గొన్నారు..



# స్ఫూర్తి పురస్కారం అందుకున్న సయ్యద్ జావిద్ పాషా..



కమాన్ పూర్ జూన్ 11. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంఅడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జావిద్ పాషాకు రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. ఇతడు ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు మోటివేషన్ క్లాసులు ఎన్జీవోస్ లో అనాధ పిల్లలకు కౌన్సిలింగ్ క్లాసులు అనాధ పిల్లల హక్కులకై పోరాటం చేయడం అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ పురస్కారం ప్రదానం చేశారు .. ఇట్టి కార్యక్రమంలో వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు .ఈ కార్యక్రమంలోఏనుగుల నరసింహారెడ్డి కట్కూరి శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి దేవి నర్సయ్య సాన రామకృష్ణారెడ్డి, మ్యాజిక్ రాజా జబ్బర్ ఖాన్ నల్లవెల్లి శంకర్, తదితరులు పురస్కారాన్ని ప్రధానం చేశారు..

# ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో భద్రత చర్యలపై తనిఖీ చేసిన ఎసిపి





గోదావరిఖని: సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలి గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్ లో భద్రత చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు, భద్రత సిబ్బంది పనితీరు మరియు హాస్పిటల్ ల లోని వార్డ్స్, పరిసరాలను గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తోకలిసి సందర్శించి, పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు సలహాలుఇవ్వడం,భద్రత, ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనల గురించి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్ ల గురించి మొదలైన విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి హాస్పిట ల్ అధికారులతో సూపరడెంట్స్ తో మాట్లాడుతూ... ప్రభుత్వ, సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారు. అదేవిదంగా కొంతమంది అనుమానస్ప దంగా హాస్పిటల్ ప్రాంతం లలో తిరుగుతుంటారు.గతంలో కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయం లో ఎవరైనా మరణించిన సందర్భాలలో బంధువులు కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది. ముందస్తు భద్రత, రక్షణ లో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్ మరియు ఎగ్జిట్ మెయిన్ రోడ్లపై మరియు ఆస్పత్రి ఎంట్రెన్స్ వద్ద అదేవిదంగా ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్ వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ లలో, వార్డ్స్ ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరు ను ఎప్పటికప్పుడు చూడాలి. పని చేయని వాటిని మెయింటైన్స్ చెక్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్ లు అని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా నీడలో ఉండే విధంగా హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరుపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ల ఆర్ ఎం ఓ లు, సూపరిండెంట్స్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీజేపీ, బీఆరెస్ పార్టీలు సంబరాల్లో ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల :కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు మంత్రి పదవి వస్తే సంబరాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బుధవారం మెయిన్ రోడ్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు మంచిర్యాల లో బీజేపీ బీఆరెస్ రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని ఆరోపించారు కాంగ్రెస్ ఎమ్మెల్యే



మంత్రి అయితే ఆరెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మంచిర్యాల నియోజక వర్గానికి నేనే మంత్రి నేనే రాజు అని స్పష్టం చేశారు ఎవరి జోక్యం ఇక్కడ అవసరం లేదని సూచించారు. డిసెంబర్ నాటికి విస్తరణ పనులు: మంచిర్యాల లోని ప్రధాన వీధుల సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. వర్షాల ఆకటంకం లేకపోతే డిసెంబర్ నాటికి రోడ్ల విస్తరణ భూగర్భ మురికి కాలువల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. రోడ్లు విస్తారంగా ఉంటేనే భావితరాలకు అభివృద్ధి ని అందించిన వారం అవుతామన్నారు కొంత మందికి రోడ్ల విస్తరణ లో నష్టం జరిగినా తర్వాత కాలంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని తెలిపారు. విశ్వనాథ ఆలయం దుకాణాల సముదాయం కూల్చి వేతకు అనుమతి లభించిందని గురువారం ఉదయం కూల్చివేతలు ఉంటాయని తెలిపారు. వేంపల్లి లో ఐటీ పార్కుకు ఆమోద ముద్రపడిందని చెప్పారు. ఆటోనగర్ పరిశ్రమలు ఏర్పాటు తో అభివృద్ధి తో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

## జగన్ పర్యటనపై మహిళల నిరసన

### మహిళలపై చెప్పలు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

ఒంగోలు,జూన్11 : ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్.. షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మారు 'మూల' స్తంభం

## ఆరోగ్యంతో బాధపడుతున్న వారికి 'అభయహస్తం'

## శ్రీధర్ అన్న బాటలో “శీనన్న”

కమాన్ పూర్ జూన్ 11: అన్నకు తోడు కాంగ్రెస్ పార్టీకి చేదోడు...అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్నకు అండగా ఉంటూ తూర్పు మారుమూల మంథని నియోజకవర్గంలో నియోజకవర్గం లో తనదైన శైలిలో యువతతో కలిసి ముమ్మర ప్రచారంలో నిమగ్నమయ్యారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సొంత ఎన్నికల్లాగా నియోజకవర్గంలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు అతడే శీను బాబు.ఆ ఫలితానికే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తింపు ఇచ్చి కీలక పదవి అప్పగించింది. పదవి లేని సమయంలోనే ఎంతో చురుకుగా వ్యవహరించి మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబుకు 33 వేల మెజార్టీ రాగా అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో అప్పటి అభ్యర్థి వంశీకృష్ణకు మంథని నియోజకవర్గంలో 53 వేల మెజార్టీ వచ్చింది. దీంట్లో శ్రీధర్ బాబు తో పాటు శీను బాబు కీలక పాత్ర వహించారు.

కాగా అనారోగ్యంతో ఎవరైనా బాధపడితే ఒక్క ఫోన్ కాల్ చాలు అతనికి చేస్తే అక్కడికి వాలిపోయి వారి బాగోగులు చూసుకొని వైద్యులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేలా ఆయన డాక్టర్లకు సూచిస్తారు. ఆయనతోపాటు అతని వద్ద ఉండే చూడుకైనా కార్యకర్తలు సైతం నియోజకవర్గంలోని ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటారు. వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాను ఒక సైనికుడు. కార్యకర్తలా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డారు. తన కుటుంబం గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉంటూ తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి “ ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా పనిచేసిన, ఆయన మరణ అనంతరం అన్న శ్రీధర్ బాబు గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాల్లో ణిస్తూ ప్రభుత్వంలో ముఖ్య



పాత్ర పోషిస్తూ రాష్ట్ర మంత్రి గా కొనసాగుతున్న... ఎ లాంటి గర్వం, అహంకారం. లేకుండా ఒక సామాన్య కార్యకర్తల, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోతూ మ హిళలకు అన్నల, తమ్ముడిలా, ఒక కొడుకు లా... సామాన్యుడిలా కాంగ్రెస్ పార్టీ బలో
పేతం కోసం పనిచేస్తూ.. మంథని నియోజక వర్గంలో అన్న శ్రీధర్ బాబు గెలుపులో లక్ష్మ ణునిలా.... భాగమై కష్టపడ్డ తమ్ముడే దుద్దిళ్ల శ్రీను బాబు... శ్రీను బాబు సేవలను స్వ యంగా గుర్తించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అభిష్టానం తెలంగాలు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల అన్నకు తమ్ముడిగా శ్రీను బాబు కు గుర్తింపు అభించింది.

పదవులు ముఖ్యం కాదు.. ప్రజాసేవలో మా కుటుంబం పనిచేస్తుంది: పీసీసీ ప్రధాన కార్యదర్శిదుద్దిల్ల శ్రీను బాబు

తమకు పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవలోనే తమ కుటుంబం పనిచేస్తుందని టీ. పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. తమకు పదవులు కొత్త కాదని, తమ కుటుం గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవలోనే ఉందని, ఇక కూడా ఉంటుందని, మంథని నియోజక వర్గ ప్రజల ఆర్వాణాలు తమ కుటుంబానికి శ్రీరామరక్ష అని శ్రీనుబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ అధిష్టానం గుర్తింపు ఇస్తుందని, పార్టీలో నిరంతరం కష్ట పడుతున్న వారికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీనుబాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలో కాకుం డా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో కూడా మరిం త బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని, అధిష్టానం నాపై పెట్టుకున్న సమ్మకం వమ్ము చేయకుండా తన వంతుగా కష్టపడతా సని శ్రీను బాబు తెలిపారు. తన నియమాగా నికి కృషి చేసిన కాంగ్రెస్ అధిష్టానానికి మం థని నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తన దైవం అయిన అన్న శ్రీధర్. బాబుకు శ్రీనుబాబు ధన్యవాదాలు తెలిపా రు. శ్రీనంబాబు నియామకంతో మంథనిని యోజకవర్గం లోనే కాకుండా జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబ రాలు తీసుకున్నారు. కాదా మంథనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్న శీను బాబుకు పిసిసి ప్రధాన కార్యదర్శి రావడంతో మంథని నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యకర్తలు ఆనందాల మధ్య శీను బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




# మరో 20 రోజులు రేషన్



హైదరాబాద్, జూన్ 11,: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. హరీశ్ రావు గడువు పెంచడంతో... రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్పయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ప్రాణం తీస్తున్న ఈత సరదా..



రాజమండ్రి, జూన్ 11,: ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది. అడుతూపాడుతూ వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబా లలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.నిన్నటికి నిన్న గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో? రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి.విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు? ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది.ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం.మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరాదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు.ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

# రియల్ ఆఫర్లను పట్టించుకోని జనాలు

హైదరాబాద్, జూన్ 11,: తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తబ్దుగా ఉన్నట్లు కనపడుతుంది. అనేక అధ్యయనాలు ఇవే చెబుతున్నాయి. అనేక కారణాలు రియల్ రంగంలో స్తబ్దతకు కారణాలుగా చెబుతున్నారు. గతంలో ఫ్లాట్లు, ప్లాట్లు క్రయ విక్రయాలు జోరుగా జరిగేవి. కానీ కొన్ని రోజుల నుంచి అవి తగ్గుముఖం పట్టాయని రిజిస్ట్రేషన్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అంటున్నారు. అదే సమయంలో బిల్డర్లు అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నారు. తక్కువ ధరలకే విక్రయిస్తామని చెబుతున్నప్పటికీ కొనుగోలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. మరీ నెల రోజుల నుంచి అంటే మే నెలలో రియల్ రంగం మరింత దిగజారిపోయిందని రియల్ రంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో పరిణామాలే... ఇందుకు ప్రధాన కారణం అమెరికాలో జరుగుతున్న పరిణామాలు అని చెప్పాలి. ఈ ఏడాది జనవరి నుంచి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన అనుసరిస్తున్న విధానాలు రియల్ రంగంపై ప్రభావం చూపుతున్నాయంటున్నారు. అమెరికాకు వెళ్లి డాలర్లు సంపాదించి తమ తల్లిదండ్రులకు ఇళ్లు కానీ, ఇంటి స్థలాలను కాని కొనుగోలు చేసి పెట్టేవారు. అవి భవిష్యత్ లో తమకు స్థిరాస్థిగా ఉంటుందని ఆశపడేవారు. కానీ గత కొన్ని రోజుల నుంచి డాలర్ డ్రీమ్స్ కరిగిపోతుంది. చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయడం పై నిషేధం విధించిన ట్రంప్ అమెరికా ఫస్ట్ అనే నినాదాన్ని అందుకోవడంతో అక్కడ ఉద్యోగాలకు కూడా భద్రత లేకుండా పోయింది దీంతో రియల్ రంగంపై పెట్టుబడి పెట్టే వారు చాలా వరకూ తగ్గారని చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల అనేక వెంచర్లుభారీగా వెలిశాయి. కమ్యునిటీ అపార్ట్ మెంట్లను ముందుగానే నిర్మించి రెడీ టు ఆక్యుపై అన్న నినాదంతో బిల్డర్లు రియల్ రంగానికి ఊపు తెద్దామని భావించారు. హైడ్రా కూల్చివేతలతో కొంత తగ్గినప్పటికీ అన్ని అనుమతులను న్యాయవాదులతో పరిశీలించిన తర్వాత కొనుగోలు చేసేవారు. కానీ మే నెల నుంచి మాత్రం తక్కువ ధరకు ఇస్తామన్న అపార్ట్ మెంట్ లో ఫ్లాట్లు కొనేవారు లేకుండా పోయారని, చదరపు గజంపై వెయ్యి నుంచి రెండు వేల రూపాయలు తగ్గించినా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని రియల్ వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కూడా తమ ఉద్యోగంలో భద్రత లేని కారణంగా హౌసింగ్ పై పెట్టుబడి పెట్టేకన్నా, వేరే ప్రత్యామ్నాయం వైపు చూస్తుండటంతో రియల్ రంగం నేల చూపులు చూస్తుంది.

# రాజకీయాల్లోకి జూనియర్...



విజయవాడ, జూన్ 11: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయనను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## జగన్ అదే తప్పు...

# మళ్లీ..మళ్లీ చేస్తున్నారా



విజయవాడ, జూన్ 11,: వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చి పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

## మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

న్యూఢిల్లీ, : వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

## పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి

# అంగన్వాడీలో చేర్పించండి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జూన్ 11: పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కారా?నా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.

## స్ఫూర్తి అవార్డు అందుకున్న నల్లవెల్లి శంకర్

కమాన్ పూర్ జూన్ 11. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి 32 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందుకున్నారు. నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అధ్యక్షుడైన సాన రామకృష్ణారెడ్డి తో కలిసి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొని మంచి గుర్తింపు పొందారు. దీంతో హైదరాబాదులోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి ,దేవీ లక్ష్మీనరసయ్య, సాన రామకృష్ణారెడ్డి కట్కు రే శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు కొత్త నైపుణ్యాలు నేర్పిద్దాం



ప్రస్తుత కంప్యూటర్ యుగంలో ఉన్న మనతోపాటుగా ప్రపంచమంతా ఉరుకులు పరుగులతో కూడిన జీవితంలో సతమతమవుతున్నాం. కెరీర్, ఉద్యోగం, వ్యాపారం ఇలా కారణాలేమైనా వాటిని అందుకునే క్రమంలో పిల్లల పట్ల ఒకింత నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తూనే ఉన్నాం. వాళ్లే స్వయం శక్తితో ఎదుగుతారనే భరోసా కావొచ్చు. ప్రతిదీ నేర్చుకు ంటారనే నమ్మకమైనా ఉండొచ్చు. ఇంటిల్లిపాదీ ఇలా ఉరుకులు పరుగులు తీస్తున్న క్రమంలో పిల్లల చదువు, పెంపకం, ఆరోగ్యం ఇలా అనేక అంశాలు ప్రభావితం అవుతూనే ఉన్నాయి. తల్లిదండ్రులు బిజీగా గడుతున్న సమయంలో పిల్లలు మొబైల్‌ఫోన్లకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారుతున్నారు. ఏదో కొద్దిసేపైతే ఫర్వాలేదు. ఖాళీ దొరికినప్పుడల్లా ఫోన్లతో వాళ్లు కూడా గడిపేస్తుండటం నేడు అన్నిచోట్లా చూస్తున్నాం. ఫోన్ లేదా టీవీలకు పిల్లలు అతుక్కుపోవటం కొంచెం ఆందోళన కల్గించే విషయమే. ఫలితంగా రొటీన్ పనుల చట్రంలో ఇరుక్కుపోయి స్థూలకాయులు, మందమతులుగా పిల్లలు మారిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడ ఎవ్వరినీ నిందించాల్సిన అవసరం లేదు.నేటి రోజుల్లో ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుండటం తెలిసిందే. లేనిపక్షంలో కుటుంబ జీవనం గడవటం కష్టమవుతోంది. ఈ క్రమంలో పిల్లల పెంపకం విషయంలోనూ కాసింత ఓపిగ్గా తల్లిదండ్రులు కొంత శ్రద్ధ తీసుకుని వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. తాము బిజీగా ఉంటున్నామనే పేరుతో పిల్లల పెంపకం, వారి జీవన విధానాన్ని గాలికొదిలేస్తే ఆ ప్రభావం వారి పెంపకం, వృద్ధి, వికాసంపై కూడా పడుతుంది. ప్రతిరోజూ ఎంతోకొంత సమయం పిల్లలకు కేటాయిస్తే వారి ఇబ్బందులు, సమాజపరంగా ఎదుర్కొంటున్న సమస్యలు, చదువుపరంగా కావాల్సిన అవసరతలు తెలుసుకుని పరిష్కరించటానికి అవకాశం ఉంటుంది. మరికొన్ని రోజుల్లో వేసవి సెలవులు రాబోతున్నాయి. ఈ సెలవుల్లో తమ పిల్లల ఆసక్తులను తెలుసుకుని, గమనించి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదోఒక కొత్త నైపుణ్యాలను నేర్పిస్తే వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అవకాశం ఉంటుంది.

నైతిక విలువలు : పిల్లలకు నీతికథలు, సూక్తులు, జాతీయాలు, మంచీచెడు గురించిన విచక్షణ గురించి సవివరంగా తెలియజేయాలి. ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? కుటుంబంలోని పెద్దల పట్ల ఎలా ఉండాలనేది తెలియజేయాలి.

స్వయంగా నేర్చుకోవాలి : చిన్న కుటుంబాలు కావటంతో సమయంలేక పిల్లలకు ఫోన్లు ఇచ్చేస్తున్నాం. వారు యాంత్రిక జీవితానికి అలవాటు పడుతున్నారు. స్వతంత్రంగా ఆలోచించే శక్తి ఉండటం లేదు. యానిమేటెట్ లోకమే నిజమనుకునే పరిస్థితి ఉంది. ఇలా కాకుండా వారితో మమేకమై కొత్త విషయాలు నేర్పించాలి.సృజనాత్మకత : పిల్లల్లో ఆల్‌రౌండ్ అభివృద్ధి చెందాలంటే వారి వయస్సుకు సరిపడినంత ఆలోచనా శక్తిని పెంపొందించాలి. తార్కికంగా ఆలోచించేలా ప్రోత్సహించాలి. సృజనాత్మకను తట్టి లేపాలి. కష్టం, సుఖం, లాభం, నష్టం, ఆనందం, దు:ఖం, గెలుపు, ఓటములు అనే నిజ జీవితాన్ని పరిచయం చేయాలి.

బాధ్యతను గుర్తుచేయాలి : కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల పాత్రల గురించి తెలియజేయాలి. వారి పట్ల ఎలా నడుచుకోవాలో వివరించాలి. క్రమశిక్షణగా ఉంటే ఒనగూరే ప్రయోజనాలు, లోపిస్తే వచ్చే దుష్పరిణామాలు తెలపాలి. ఏరోజు పాఠాలు అదేరోజు చదివేయటం, హోంవర్కులు పూర్తిచేయటం వంటివి ప్రోత్సహించాలి. దైనందిన కార్యక్రమాల్లో అలసత్వం ప్రదర్శించకుండా చూడాలి.విచక్షణ పెంపొందించాలి : జీవితం అంటే అన్ని కల గలిపిన నిజ ప్రపంచమని పిల్లలకు తెలియజేయాలి. బయటా లేదా ఇంట్లో ఉన్న పెద్దవారితో పిల్లలను మాట్లాడించాలి. తద్వారా పిల్లలు జ్ఞానవంతులు అవటమే కాకుండా భాషా సంపదను కూడా వృద్ధి చెందించే వారవుతారు.మానసిక వికాసం : పిల్లలు నేడు ప్రధానంగా ఎదుర్కొనే సమస్యల్లో మేథా సంపత్తిలోపం ఒకటి. దీని కోసం ఆటలు ఆడించాలి. చదరంగం (చెస్), చిన్న చిన్న గణిత ప్రశ్నల సాధన, ఏక చలరాశిలో సమీకరణల సాధన, చతుర్విధ ప్రక్రియల మీద సాధన, గణన సామర్థ్యం అత్యంత ఆవశ్యమైంది. వీటిని నేర్పటం ద్వారా పిల్లలో ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది.

తార్కికశక్తి పెరుగుదల : పిల్లలకు తర్కపరమైన జ్ఞానాన్ని వృద్ధి చెందేలా కృషిచేయాలి. సుడోకో, పదకేళి, పద చదరాలు, సంఖ్యా చదరాలు, పొడువు, విడుపులను నేర్పించటం ద్వారా వారికి తార్కిపరమైన ఆలోచనాశక్తి పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎదురయ్యే ఎంత పెద్ద సమస్యకైనా తార్కిక ఆలోచనా శక్తి దాని ద్వారా పరిష్కరించుకునే సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది.

వ్యర్థాలతో పరికరాలు : ఇంట్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులతో అందమైన కళాకృతులను రూపొందించటం నేర్పించాలి. పగిలిన గాజులతో దండలుగా తయారుచేయడం, చరవాణిలకు స్టాండులను తయారు చేయటం, అట్టముక్కలతో చిన్న ఆకారాలను గణిత నమూనాలను చేయించటం మంచిది.

ఉద్వేగాల నియంత్రణ : జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవటానికి ప్రధానంగా మన పిల్లల చేత వైకుంఠపాళీ ఆటను ఆడించటం మంచిది. తద్వారా వారికి గెలుపు ఓటములపై అవగాహన, కష్టం ఎదురైనప్పుడు నిలదొక్కుకోగలిగిన శక్తి, నష్టం ఎదురైనప్పుడు తట్టుకునే ధైర్యం, జీవితంలో ఏదైనా సాధించాలనే ఆసక్తి పెంపొందుతుంది.

శ్రమించే అలవాటు : శ్రమ జీవనాన్ని చిన్నతనం నుంచి అలవాటుగా మార్చాలి. పది సంవత్సరాల దగ్గర పడిన పిల్లలకు వారి దైనందిన కార్యక్రమాలను వారే చేసుకునేలా ప్రోత్సహించాలి. కౌమార దశలోని పిల్లలను అవసరమైతే బయట పనులకు పంపించటం ద్వారా మంచిచెడూ విచక్షణ తెలుస్తుంది. బయట పనులకు పంపటానికి వీలుకాని సందర్భంలో ఇంట్లో తోట పెంపకం పనులనైనా నేర్పాలి. తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉ ండటంతోపాటుగా ప్రకృతిలో మమేకమవుతారు.

కళలపై ఆసక్తి : సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, కవిత్వం, శిల్పనిర్మాణం వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలి. చక్కని దస్తూరి కోసం చేతిరాత నేర్పించటం, పఠన అవగాహనపై చందమామ, ఇతర కథలను చదివించటం మేలు.

స్వీయ రక్షణ : స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించటం ద్వారా మానసిక ఆందోళనలు తగ్గుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటి క్లాసులకు సైతం హాజరుకావొచ్చు.

## తగ్గేదెలా అంటున్న రెడ్డమ్మలు

కర్నూలు, జూన్ 11,: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో చెబుతున్న మాటలను కూడా ఎమ్మెల్యేలు లెక్క పెట్టడం లేదు. ఎమ్మెల్యేలు పనితీరును మెరుగుపర్చుకోకపోతే వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారని ఆయన చేసిన హెచ్చరికలు మామూలుగా చేసినవి కావు. ఆయన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితం నేర్పిన పాఠాలను అనుసరించి ఆయన ఆ వ్యాఖ్యలు చేసి ఉ ంటారు. కానీ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మాత్రం అస్సలు మాట వినడం లేదు. తామే అన్నింటికీ అతీతులమని వారు నమ్ముతున్నారు. ముఖ్యంగా మహిళ ఎమ్మెల్యేలు కూడా అత్యధిక మంది ఎక్కువగా తమ తమ నియోజకవర్గాల్లో ఇటువంటి విమర్శలను ఎదుర్కొంటున్నారు.. అన్నీ మారుతాయి కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలే... 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో దాదాపు ఎనభై ఎనిమిది మంది కొత్తవారు శాసనసభకు ఎన్నికయ్యారు. వీరిలో అత్యధిక మంది అతి చేస్తున్నారని చంద్రబాబుకు నివేదికలు అందుతున్నాయి. అందులోనూ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు నియోజకవర్గంలో చీమ చిటుక్కుమన్నా తమకు తెలియాల్సిందేనని అంటున్నారు. తాము చెప్పిన వారికి, సూచించిన వారికి మాత్రమే పదవులు, కాంట్రాక్టులు ఇవ్వాలంటూ అధికారులపై చిర్రుబుర్రులాడుతున్నారు. అంతటితో ఆగకుండా తమకు అడ్డం వచ్చిన వారిని అవసరమైతే పార్టీ పదవుల నుంచి తప్పించడానికి కూడా సిద్ధమవుతున్నారు. ప్రత్యర్థి పార్టీలు, తమకు గత ఎన్నికల్లో వ్యతిరేకంగా చేసిన వారిని కూడా మంచి చేసుకుని తర్వాత ఎన్నికలకు సిద్ధమవ్వాల్సిన వీరు సొంత పార్టీ నేతలను దూరం చేసుకుంటున్నారు. నా నియోజకవర్గం.. నా ఇష్టం అంటూ చెలరేగిపోతున్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిపై కూడా ఇలాంటి నివేదికలే అందాయి. క్యాడర్ ను పట్టించుకోకపోవడం, అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలని హుకుం జారీ చేయడం, పార్టీ నేతలను కూడా లెక్క చేయకపోవడం వంటివి కడప రెడ్డమ్మపై తెలుగు తమ్ముళు ఆగ్రహంగా ఉన్నారు. మరోసారి కడప టిక్కెట్ మాధవి రెడ్డికి ఇస్తే తాము పరోక్షంగా అయినా ఓడిస్తామని తెలుగుదేశం పార్టీ నేతలే శపథాలు చేస్తున్నారంటే ఏ స్థాయిలో మాధవి రెడ్డి వ్యవహారశైలి ఉ ందో అర్థం చేసుకోవచ్చు. కడప నగర టీడీపీ అధ్యక్షుడు శివకొండారెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని ఆమె చేరదీయడం కూడా విమర్శలకు దారి తీసింది. మాధవి రెడ్డి మాటలు, తీరు సొంత పార్టీ నేతలనే ఇబ్బంది పెడుతున్నాయి. మహానాడు సక్సెస్ వెనక తామున్నామన్న ధీమాతో మాధవి రెడ్డి మరింతగా రెచ్చిపోతున్నారని టీడీపీ నేతలే చెబుతున్నారు. చంద్రబాబు దృష్టిలో మాధవి రెడ్డి పడ్డారని, ఏపీలో కేబినెట్ విస్తరణ జరిగితే మధవి రెడ్డికి బెర్త్ ఖాయమని ఆమె అనుచరులు ప్రచారం చేస్తున్నారు. ఇక ఆళ్లగడ్డలో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన భూమా అఖిలప్రియ కూడా నిత్యం వివాదాల్లో చిక్కుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో ఏకగ్రీవంగా గెలిచిన అఖిల ప్రియ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2024లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తాను చెప్పినట్లే నడుచుకోవాలని ఆమె ఆదేశాలు జారీ చేయడంతో పాటు తాను సూచించిన వారికే పదవులు ఇవ్వాలంటున్నారు. హైకమాండ్ వద్ద పైరవీలు చేసుకుని పదవులు తెచ్చుకున్న వారిని ఆళ్లగడ్డ లో కాలు మోపనివ్వబోనీయమని కూడా అఖిలప్రియ చేసిన హెచ్చరికలు పార్టీనే ఇబ్బందులు పెడుతున్నాయి. మరొక వైపు ఆళ్లగడ్డలో చికెన్ దుకాణాల నుంచి ఆమె అనుచరులు అక్రమంగా వసూళ్లకు దిగడం కూడా విమర్శలకు తావిస్తుంది. ఇక అఖిలప్రియకు సొంత బంధువులందరూ దూరం కావడంతో పాటు పార్టీ నేతలను కూడా డోన్ట్ కేర్ గా వ్యవహరిస్తుండటంతో ఇప్పుడు అఖిలప్రియకు క్యాడర్ నుంచి కూడా కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

# శభాష్ మాధవీలత...

ఒంగోలు, జూన్ 11,: కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్దం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అధ్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, ఏయూజ నుంచి ః.ఎవఇఫ్ట్ర, ఔమి వరంగల్ నుంచి ఓ.ఎవఇఫ్ట్ర (గోల్డ్ మెడల్), ఎమి మద్రాస్ నుంచి ఖప్ట్ర.ఆ (2000) పూర్తి చేశారు. 2003 నుంచి ఎమాఇలో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉ న్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ ూఇంఓలో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎమాఇలో మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది.

## కొడిమ్యాలలో అమ్మ మాట... అంగన్వా డి బాట



కొడిమ్యాల, మే 11: కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్యాల ప్రాజెక్ట్ ఏ సి డి పి ఓ అరవింద మేడం ప్రీస్కూల్ కు కొత్తగా నమోదు చేసుకున్న పిల్లలకు పువ్వులతో స్వాగతించడం జరిగింది తర్వాత కార్యక్రమానికి విచ్చేసిన తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీలో నమోదు చేపించాలని అంగన్వాడీ కేంద్రంలో ఉన్న ప్రీస్కూల్ మెటీరియల్ పిల్లలకి తొందరగా అర్థమయ్యేలా నూతన విద్యా విధానం తో రూపొందించబడినవి కావున పిల్లలకి మెదడు అభివృద్ధి చెందడానికి దోహదపడే విధంగా ప్రీస్కూల్ కార్యక్రమాలు ఉంటాయని కాబట్టి అందరూ పిల్లలని అంగన్వాడిలో నమోదు చేయించి రోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లుల కు సూచించడం జరిగింది మరియు అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం లో భాగంగా ఎగ్ బిర్యానీ ఇవ్వడం జరిగింది ప్రీ స్కూల్లో ఉన్న పిల్లలకి అసెస్మెంట్ కార్డ్స్ మరియు ప్రీస్కూల్ విద్యనభ్యసించి ప్రైమరీ పాఠశాలకు వెళ్లే పిల్లలకి ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది అనంతరం అమ్మ మాట అంగన్వాడి మాట కార్యక్రమ నినాదాలతో ర్యాలీని తీయడం జరిగింది ఈ కార్యక్రమానికి కొడిమ్యాల సెక్టార్ సూపర్వైజర్ జి ఉమా కొడిమ్యాల గ్రామ అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి సుజాత కాంతమ్మ హసీనా బేగం స్వప్న మమత అర్చన లావణ్య అనసూయ అంగన్వాడి ఆయాలు హాజరు కావడం జరిగింది

## తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రామగుండం: స్థానిక ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయంలోతెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం ఎంతో సంతో షం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రివర్యుల కుండా సురేఖ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శైలజ రామన్, ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు చేసే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలకు ఆనంద పడుతూ వారికి క్షీరాభిషేకం చేయడం జరిగింది రాష్ట్రంలోని 6500 మంది అర్చకులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాగుండాలని వారి గోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు చేయడం జరుగుతోంది రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వము బావుండాలని అర్చక లోకం కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు. నిట్టూరి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు కాందూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, ఆచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారా యణ శర్మ,వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు పాల్గొన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత



కరీంనగర్ జూన్ 11 మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట









తాండూర్: తాండూర్ మండలంలోని పరిధిలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప మరియు సూపర్వైజర్ల ఆదేశాలనుసారం చంద్రపల్లి లో టీచర్ శారద,కాసిపేట ఎస్సీ కాలనీ లో టీచర్ సాలిగామ విజయలక్ష్మి,త్రీ ఇంక్లైన్ టీచర్ సువర్ణ,తిరుమలేశ్వరి, మాధారం సెంటర్ త్రీ టీచర్ మీన లు అంగన్వాడి సెంటర్లల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అలాగే ఈరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చంద్రపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,త్రీ ఇంక్లైన్ ప్రధానోపా ధ్యాయుడు విద్యాసాగర్,ఏఎన్ మ్ లు స్రవంతి,పారిజాతం,చంద్రపల్లి పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ,పిల్లల తల్లిదండ్రులు,పాఠశాలల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

## ఆందోళనలో తల్లిదండ్రులు

నిజామాబాద్,జూన్11 : జూన్ అంటెనె మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టెక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి పాటు పాడుతాను

**సభ్యులకు విరాళం చెక్కును అందజేసిన అంబాల ప్రభు....**



జమ్మికుంట జూన్ 11: గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్,(ప్రభు) జమ్మికుంట లోని తమ నివాసంలో బుధవారం రూ : 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల,మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.మడిపల్లి స్వగ్రామంలో జన్మించిన అంబాల ప్రభాకర్ తమ గ్రామ అభివృద్ధి కి ఎంత చేసిన తక్కువనేనని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ మడిపల్లి గ్రామం రుణం తీర్చుకుంటున్నానని అన్నారు.అదే మడిపల్లి గ్రామంలోనీ ప్రజలు, నాయకులు, ఉద్యోగ ఉ పాధ్యాయులే, కాకుండా జమ్మికుంట పట్టణంలోని అధికారులు , వ్యాపారులు, రాజకీయ నాయకులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి)చెందిన మెకానిక్ రాంపల్లి మధు, దేవాలయాల అభివృద్ధికి రూ: 10,116 విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితలు పాల్గొన్నారు...

## పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ తరగతులు

కోరుట్ల,: :పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు, తోపాటు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గంగుల నరేశం హాజరై మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.ఆనంతరం అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్. అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం దృష్ట వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ.శ్రీనివాస్,నల్ల భూమయ్య,సీహెచ్.కృష్ణ మోహన్ రావు,ఆర్.పి శ్రావణ్ ,సిఆర్పీలు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**



కరీంనగర్ జూన్ 11: తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ (ఆర్ ఎం) బి. రాజు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్ మచ్చ రమేష్ లు మాట్లాడు తూ. తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థు లందరికీ ఉ చిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేషబోయిన రాము యాదవ్, నగర నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు



**ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు**

**మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్**

ములుగు,జూన్11 : కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉ చితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం

కోరుట్ల, : పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది.ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి హజరై మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలని, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.ఆనంతరం ప్రముఖ వ్యాపారవేత్త ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ తను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాలలో చదివానని,పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఆనంతరం శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతాకమూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల తోపాటు సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని చెప్పారు.ఈ సంధర్భంగా పాఠశాల నూతన భవన నిర్మాణం కొసం ప్రముఖ వ్యాపారవేత్తలు కొత్త సురేష్,వనతడుపుల రవికుమార్,బండారు రాజేశ్వర్,రేగుంట రాజేంద్ర ప్రసాద్,ఇందూరి సత్యం లు నాలుగు లక్షల యాభై వేలు రూపాయలు విరాళంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వేముల ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ , పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్, పాఠశాల ప్రబంధ కారిణి, సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజ గంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్,నీలి శ్రీనివాస్ ,ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండ బత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్, పుర ప్రముఖులు,పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్,ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విధానంలో లోపం

### సమగ్ర సాంకేతికతకు దూరం

### అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం



న్యూఢిల్లీ,జూన్11: కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలు కుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగవే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగు తుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్దికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# సీనియర్లకు భయపడుతున్నారా

హైదరాబాద్, జూన్ 11,: ప్రభుత్వం సమర్థంగా నడవాలంటే వ్యవస్థల్లో సమర్థులైన వారు ఉండాలి. ముఖ్యంగా మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఉండటంతో పాటు వారంతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాల్సి ఉంది. లేకపోతే పాలనపై ప్రభావం పడుతుంది. పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోకపోతే రాజకీయంగానూ విమర్శలు వస్తాయి. ముఖ్యమంత్రిగా పట్టు లేదని.. అందుకే మంత్రి పదవుల్నీ ఇవ్వలేకపోతున్నారని అంటారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురవుతోంది. తెలంగాణ కేబినెట్‌లో మొత్తం పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. వీరిలో పన్నెండు మంది మాత్రం ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏడాదిన్నర కిందట ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరు స్థానాలను ఖాళీగా ఉంచారు. వాటిని చూపించి ఎంపీ ఎన్నికల్లో ఆశావహుల్ని పరుగులు పెట్టించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా పెట్టించారు. కానీ ఫలితం ఎనిమిది సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎఫెక్ట్ తో పాటు.. మంత్రి పదవుల రేసు తీవ్రంగా ఉండటంతో ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ ఊహించనంతగా ఉంది. ఎవరికి ఇచ్చినా మరొకరు తిరుగుబాటు చేస్తారన్న భయంతో మూడు పదవుల్ని ఖాళీగా ఉంచి మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సీఎం ప్రధాన విధి. అ?యతే ఇప్పటి వరకూ హోం, హోంశాఖ వంటి ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. పేరుకు ముఖ్యమంత్రి చూస్తారు కానీ ఆయనకు అంత తీరిక ఉండదు. మంత్రుల్లేని శాఖలన్నమాట. అలాంటి కీలకమైన శాఖలకూ మంత్రులు లేకపోవడం సీఎం విధి నిర్వహణలో సమస్యలు తెచ్చి పెడుతుంది. అందుకే పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం సీఎం వైఫల్యమేనంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నా.. మొత్తం మంత్రి వర్గాన్ని సిద్ధరామయ్య ఏర్పాటు చేసుకున్నారని కొంత మంది గుర్తు చేస్తున్నారు.మంత్రి పదవుల కోసం పోటీ అనేది సహజంగానే ఉంటుంది. కేబినెట్ మంత్రులపై కసరత్తు జరిగినప్పుడు కేవలం ఒక్కటి మాత్రమే ఖాళీగా ఉంచి ఐదు పదవుల్ని భర్తీ చేయాలనుకున్నారని.. వివాదాస్పదమైన ఒకరిద్దరు మంత్రుల్ని తప్పించి.. కొత్త వారికి చాన్సివ్వాలనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి పరిస్థితులు కనిపించలేదు. తీవ్రంగా మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారికి చాన్స్ దక్కలేదు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మూడు పదవులు దక్కాయి కానీ.. గ్రేటర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఒక్క పదవి కూడా లేదు. ఇలా సమీకరణాలను చూసుకోలేకపోవడం.. పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం రేవంత్ రెడ్డికి సమస్యగా మారింది. ఆయన పాలనపై , పార్టీపై, ప్రభుత్వంప పట్టు సాధించలేదనడానికి నిదర్శనమని అంటున్నారు.కలిసొచ్చిన సామాజిక వర్గాలు: తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని తెలంగాణ మంత్రి పదవులు వరించాయి. సామాజిక సమీకరణాలు, ఆయా ప్రాంతాలకు ప్రాతినిధ్యం ఇలా అనే విషయాలు పరిశీలించిన కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా ముగ్గురికి తెలంగాణ క్యాబినెట్లో చోటు కల్పించింది. తాజాగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సర్పంచ్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే అయి.. తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర మంత్రి అయ్యారు.తెలంగాణలో 119 నియోజకవర్గాలు, ఒక గవర్నర్ నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేతో కలిపి 120 స్థానాలు ఉన్నాయి. రాష్ట్ర కేబినెట్ లో మొత్తం 18 మందికి చోటు కల్పించవచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా కేబినెట్ విస్తరణలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరిని మంత్రి పదవి వరించింది. బీసీల్లో మొత్తం 7 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండగా, అత్యధిక జనాభా, ప్రాబల్యం ఉన్న సామాజికవర్గం కావడంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి తెలంగాణ కేబినెట్ బెర్త్ ఆందోళనలకు దిగుతున్న సీనియర్లు భోధన్ శాసనసభ్యుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉన్నారు. సుదర్శన్ రెడ్డిని మంత్రిని చేయడానికి రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో హస్తిన వెళ్లిపోయారు. గట్టిగా సిఫారసు కూడా చేశారు. అయినప్పటికీ అధిష్టానం రేవంత్ రెడ్డి మాట పట్టించుకోనట్టు తెలుస్తోంది. సుదర్శన్ రెడ్డిని పక్కనపెట్టి.. సామాజిక సమతూకంతో బీసీ, ఎస్సీ లకు మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించి.. దానిని అమలులో పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవంగా ఈ పరిణామం సుదర్శన్ రెడ్డి ఇలాంటి వారికి మింగుడు పడడం లేదని ఆయన వర్గీయులు అంటున్నారు. అందువల్లే మంగళవారం బోధన్ బందుకు వారు పిలుపునిచ్చారు. అయితే ఈ బంద్ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది చూడాలి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి అనేక సందర్భాలలో మంత్రి పదవులు ఆశించి భంగపడిన సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారితో చర్చలు జరిపారు. భవిష్యత్తులో జరిగే విస్తరణలో ప్రాధాన్యం కల్పిస్తామని మాట ఇచ్చారు. ఆ సమయంలో వారు మీనాక్షి మాట విన్నప్పటికీ.. ఆ తర్వాత మళ్లీ అలకపాన్పు ఎక్కారు.ఇక మల్ రెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో కీలక వ్యాఖ్యలు చేశారు.. క్షేత్రస్థాయిలో పార్టీకి పట్టు తగ్గిపోతోందని.. వాస్తవంగా ఏం జరుగుతుందో తెలుసుకునే బాధ్యతను అధిష్టానం చేయలేకపోతుందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఒక రకంగా రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.. అయితే ఆయన వేరే దారి చూసుకుంటారా? లేక మలి దశ విస్తరణలో మంత్రి పదవి దక్కించుకుంటారా అనేది చూడాల్సి ఉంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా అధిష్టానం పై ఆగ్రహంగా ఉన్నారు. మంత్రి పదవి వస్తుందని ఆయన గట్టి నమ్మకంతో ఉన్నారు. ఢిల్లీ పెద్దలతో కూడా సంప్రదింపులు జరిపారు. శుభవార్త వస్తుంది అనుకుంటున్న తరుణంలో ఊహించని విధంగా ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో అధిష్టానం పై ఆయన ఒక రకమైన అసంతృప్తి భావనతో ఉన్నారు. తనను అధిష్టానం మంత్రి పదవికి పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మంత్రి పదవులు లభించిన వారు మాత్రం ఆనందంగా ఉన్నారు. తమ అనుచరులతో సంబరాలు జరుపుకుంటున్నారు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.. ఇప్పటికే ఓ కీలక నాయకుడు ఢిల్లీ వెళ్ళిపోయారు.

## అంబరానంటిన సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవాలు..



తాండూర్, తాండూరులోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో గత నలభై రెండు రోజులుగా సాగినటువంటి శాస్త్రీయ నృత్య తరగతులు మంగళవారం రోజున ముగియనుండగా నేర్పిన నృత్యాలను తల్లిదండ్రులకు చూపే విధంగా నర్తన రేఖ నాట్య కళాక్షేత్రం వారు స్థానిక సురభి గోదాక్షేత్ర ఫంక్షన్ హాల్ లో నృత్యసంబరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆగమ రావు అలాగే విద్యా భారతి స్కూల్ కరస్పాండెంట్ శరత్ కుమార్ అలాగే నాట్య గురువు మాచిరాజు రాజేష్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆసిఫాబాద్ కు చెందినటువంటి రంగయ్య అలాగే మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్ ,లక్ష్మణ్, రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన కావించారు. ఆగమ రావు మాట్లాడుతూ మన తాండూరు మండలాన్ని మరో కూచిపూడి మండలం గా తీర్చిదిద్దాలని దానికి కావాల్సిన ప్రోత్సాహాన్ని మేము ఇస్తామని హామీ ఇచ్చారు మేము అడగగానే సురభి గోదాక్షేత్ర ఫంక్షన్ హాల్ మాకు ఉచితంగా ఇచ్చి చిన్నారులలో దాగున్న ప్రతిభను తల్లిదండ్రులకు తెలిసే దిశగా మాకు ఎంతో సహాయం చేశారు.అలాగే విద్యా భారతి స్కూల్ కరస్పాండెంట్ శరత్ కుమార్ భవిష్యత్తులో తనకు ఏ అవసరమున్న మా విద్యాసంస్థ ఉంటుందని అలాగే మేము తనకు ఎల్లవేళలా సహాయం చేస్తామని చెప్పారు.అలాగే డాన్స్ మాస్టర్ నర్తన రేఖ నాట్య కళాక్షేత్రం ఫౌండర్ అలాగే డాన్స్ టీచర్ రేఖ మాట్లాడుతూ ఈ 42 రోజులు పిల్లలను మా వద్దకు పంపించి మాపై నమ్మకం ఉంచి ఈ కార్యక్రమము సజావుగా సాగటానికి తోడ్పడినటువంటి తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి కూడా తాను పేరుపేరునా ధన్యవాదాలు తెలుపడం జరిగింది.అలాగే పిల్లలు మహాగణపతి అదివో అల్లదివో ఒకపరి ఒకపరి జతి స్వరం ఇలా కూచిపూడికి సంబంధించిన వివిధ అంశాలపై నృత్యాలు చేయడం జరిగింది. పిల్లలు ఆలపించినటువంటి శ్లోకాలు తల్లిదండ్రులను అలాగే చూపర్లను ఎంతో ఆకర్షించాయి.రేఖ తన బాల్య దశలో విద్యా భారతి స్కూల్లో ఒక విద్యార్థినిగా అలాగే ఇప్పుడు అదే స్కూల్లో ఒక సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసి అందులో డాన్స్ టీచర్ గా తాను నివసిస్తున్న వంటి తాండూర్ జిల్లాకే ఒక మంచి పేరు తేద్దామని సదుద్దేశంతో ఈ క్యాంపు స్టార్ట్ చేసి సక్సెస్ అయ్యారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్క తల్లిదండ్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## రైతులు అయిల్ ఫామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలి.... ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట జూన్ 11:దేశంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల అయిల్ అవసరం ఉందని రైతులు అయిల్ ఫామ్ పంటలు విరివిగా పండించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి అన్నారు.బుధవారం రామ్ చరణ్ అయిల్ ఇండస్ట్రీ వరంగల్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులు అయిల్ ఫామ్ పంట ద్వారా అధికంగా లాభలు పొందవచ్చని వివరించారు. ఎకరానికి 8 నుండి 10 టన్నులు దిగుబడి వస్తుందని సుమారు లక్ష నుండి లక్ష యాభై వేల రూపాయల లాభం వస్తుందని అన్నాడు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారాద, ఆర్డీఓ ఉమారాణి,ఎమ్మార్వో, రవి చంద్ర రెడ్డి, మార్కెట్ చైర్మెన్ పాలయి శ్రీనివాస్, సొసైటీ ఛైర్మెన్ బొబ్బల రమణ రెడ్డి, రామ్ చరణ్ ఇద్దస్ట్రి యాజమాన్యం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో అమ్మ మాట.. అంగన్వాడి బాట



మెదక్ జిల్లా జూన్ 11 : పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ఒకటి రెండు ఎనిమిది వ అంగన్వాడి కేంద్రాలలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.. అంగన్వాడీ టీచర్ సుక్కమ్మ మాట్లాడుతూ అల్లాదుర్గ్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మలత, సూపర్వైజర్ పుష్పలత ఆదేశాల మేరకు రెండున్నర సంవత్సరాల నుండి 5 ఏండ్ల చిన్నారులను అంగన్వాడి బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో రెండున్నర ఏండ్ల పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పిస్తే వారికి ఏ విధమైన పోషకాహారాలు అందించబడతాయో వివరించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనురాధ.. స్వాతి.. ఆయా అనిత పిల్లల తల్లులు పాల్గొన్నారు..

## రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11: నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం మరియు పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దపల్లి : స్థానిక ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం ఎంతో సంతోషం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండసురేఖ, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,శైలజ రామన్, ధూప దీప నైవేద్య అర్చకులకు మేలు చేసే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలకు ఆనంద పడుతూ వారికి క్షీరాభిషేకం చేయడం జరిగింది రాష్ట్రంలోని 6500 మంది అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాగుండాలని వారి గోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు చేయడం జరుగుతోంది రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వము బావుండాలని అర్చక లోకం కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు. నిట్టూరి సతీష్ శర్మ, ఉపాధ్యక్షులు కాండూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, ఆచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ,వివిధ మండలాల అధ్యక్షులు అర్చకులు పాల్గొన్నారు.

# వరిరైతుకు కలసిరాని కాలం



గుంటూరు,జూన్11: వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటింగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా

## అకాల వర్షాలకు తోడు..సర్కార్ నిర్లక్ష్యం

కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు. ధాన్యం ఆరబెట్టి తీసుకెళ్లడం సాధ్యం కాదని అంటున్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంపై సమీక్ష



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11: జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి "అమ్మ మాట – అంగన్వాడి బాట'' కార్యక్రమంపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల నమోదు, మరియు కార్యక్రమ ప్రచార పద్ధతులపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాదులని, వాటి ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ నెల జూన్ 17వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమంపై విస్తృత ప్రచార ర్యాలీలు , గ్రామాలలో టాం టాం లు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.
పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, వారిని చైతన్యపరచాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మహదేవపూర్ సిడిపిఓ రాధిక మరియు ఇతర సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లకు కార్యక్రమ అమలుపై తగిన దిశానిర్దేశం చేశారు.

# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి..

**వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు..**
**చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం..**
**మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు**
**జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు..**
**వినూత్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ముందుంటోందని అభినందనలు..**



ఎన్‌టీఆర్ జిల్లా : బుధవారం తొలి జాము నుంచి చిరుజల్లులు సవ్వడి చేసస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ –ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టుల పై వెయ్యి మంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది.యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (%వీూ ఖవంప్త్రఱఅవఅఱ ాఱఙఱఖఱఅథ్ప్ర%) (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ




ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ–పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా.రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా.ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు: ఆస్పరిలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి డిమాండ్ చేశారు
బుధవారం వారి ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆస్పరిలో విజేత స్కూల్ నారాయణ ప్రైమ్ స్కూల్ నోబుల్ స్కూల్ విద్యోత స్కూల్ ముందస్తు అడ్మిషన్ చేస్తూ తల్లిదండ్రులు మాయమాటలు చెప్పి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అటువంటి పాఠశాలలపై వెంటనే ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
వారి పాఠశాలల యొక్క కరపత్రాలతో ప్రతి గ్రామంలో తిరుగుతూ ముందస్తు అడ్మిషన్ చేయడం సరి కాదన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని నాయకులు శ్రీకాంత్ నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానవ విషాదం

**ఆ విద్యార్థిని నేరస్థుడిలా చూశారు**
**న్యూజెర్సీ ఘటనపై ప్రత్యక్ష సాక్షి కథనం**
**అధికారులను సంప్రదిస్తున్నామన్న రాయబార కార్యాలయం**



వాషింగ్టన్/న్యూయార్క్ : అక్రమ వలసదారులను వెనక్కి పంపే పేరుతో అమెరికా అమానుషంగా ప్రవర్తిస్తోంది. ఓ భారతీయ విద్యార్థి చేతులు, కాళ్లు వెనక్కి కట్టేసి సంకెళ్లు వేసి నేలకు అదిమి పెట్టిన అమానవీయ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. న్యూజెర్సీలోని నేవార్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇది మానవ విషాదమని ప్రత్యక్ష సాక్షి, ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్త కునాల్ జైన్ సామాజిక మాధ్యమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థిని ఓ నేరస్థుడిలా చూశారని ఆయన మండిపడ్డారు. దీనిపై విచారణ జరపాలని, బాధిత విద్యార్థికి సహాయం అందించాలని భారత రాయబార కార్యాలయాన్ని కోరారు. నూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం దీనిపై స్పందించింది. ఈ సంఘటనపై స్థానిక అధికారులను సంప్రదిస్తున్నామని తెలిపింది.
'న్యూవార్క్ విమానాశ్రయంలో ఓ భారత జాతీయుడు ఇబ్బందులు పడ్డాడని సామాజిక మాధ్యమాలలో పెట్టిన పోస్టుల ద్వారా తెలుసుకున్నాం. దీనిపై అధికారులను సంప్రదిస్తున్నాం. భారత జాతీయుల సంక్షేమం కోసం కాన్సులేట్ కట్టుబడి ఉంది' అని ఎంబసీ తెలిపింది. ఉగ్రవాదులతో కూడా ఇలా ప్రవర్తించరని జైన్ ఆవేదన వ్యక్తం చేశారు. 'పరిసరాలలో యాభై మంది వరకూ ఉన్నారు. కానీ మాట్లాడేందుకు ఎవరూ సాహసించలేదు. తాను దిక్కులేని వాడినని అతను భావించాడు. అతను ఎందుకలా అనుకున్నాడో నాకు తెలియదు. అతను హిందీలో మాట్లాడాడు. తమకు హిందీ తెలియదని అధికారులు చెప్పారు. నేను ఏమన్నా సాయపడగలనేమోనని అనుకున్నా. పోలీసు అధికారి వద్దకు వెళ్లి ఆ విద్యార్థి ఏం చెబుతున్నాడో మీకు వివరిస్తానని తెలియజేశాను. కానీ ఆయన నన్ను అనుమతించలేదు. పైగా ఇంకొంతమంది పోలీసులను పిలిచాడు' అని జైన్ వివరించారు. 'మోటుగా కన్పించే వ్యక్తిని విమానంలోకి అనుమతించరు. కాబట్టి అధికారులు పైలెట్‌ను పిలిచారు. ఇతర ప్రయాణికులకు ముప్పు కలిగించే అవకాశం ఉన్నందున అతనిని అనుమతించబోనని పైలెట్ చెప్పాడు. అప్పుడు ఏం జరిగిందంటే అధికారులు ఆ విద్యార్థిని కిందికి పడదోసి నొక్కి పెట్టారు. మరో ఏడెనిమిది మంది పోలీసులు వచ్చి అతని కాళ్లు, చేతులకు సంకెళ్లు వేశారు. అది చూసి నేను విలపించాను. అధికారులు ఆ విద్యార్థిని ఓ పిచ్చోడిలా చూశారు. తాను మతిలేని వాడిని కానని, తనను పిచ్చివాడిగా చూపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అతను గగ్గోలు పెట్టాడు. అతనికి ఇంగ్లీషు రాదు. అందుకే హిందీలో మాట్లాడాడు. కానీ అది వారికి అర్థం కాలేదు' అని జైన్ తెలిపారు. గతంలోనూ అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు సరైన ధ్రువపత్రాలు లేని వలసదారుల పేరిట భారతీయులను ఇలాగే అమానుషంగా స్వదేశానికి పంపిన సంగతి తెలిసిందే.

# రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం




మెదక్, జూన్ 11 : నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్ధిదారులకు సాయం అందించాల్సి ఉ ండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది. జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ–1లో రూ.50 వేలు, కేటగిరీ–2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్ధిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

# అక్షరాలు దిద్దించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్

సిరివెళ్ల: మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుదవారం నాడు నిర్వహించారు.వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు సుమారు 60 మంది హాజరయ్యారు.అభం శుభం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంతరించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.తమ చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానోదయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వదించారు.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరూపుతూనప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి విశేష పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామసుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి షీ టీం ఎస్ఐ లావణ్య


కమాన్ పూర్ జూన్ 11. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. బుధవారంరామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామం లోని గోదాం హమాలీ వర్కర్స్ కి షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, పాల్గొన్నారు.

# ఆ సమయంలో నిజంగానే పూనకాలు వచ్చాయన్న నవీన్ చంద్ర



టాలీవుడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ నవీన్ చంద్ర గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన హీరోగా, విలన్‌గా తెలుగు సినిమాలలో నటించి మెప్పించాడు. అరవింద సమేత చిత్రంలో ఆయన ఆవేశం, కత్తులతో హత్య చేయడం వంటి పాత్రల్లో జీవించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమాతో నవీన్ చంద్ర క్రేజ్ మరింత పెరిగింది. అనంతరం కూడా నవీన్ చంద్ర దాదాపు అలాంటి పాత్రలు పోషించాడు. ఇక అమ్ము అనే చిత్రంలో అయితే ప్రతి క్షణం భార్యని అనుమానిస్తూ సైకోలా ఉండే పాత్ర పోషించాడు. ఓటీటీలో ఆయన పాత్రకి బాగా కనెక్ట్ అయిన జనాలు అతడు బయట ఎక్కడ కనిపించిన కూడా మాట్లాడడానికి కాస్త జంకేవారట. మంత్ ఆఫ్ మధు సినిమాలో నవీన్ చంద్ర భార్య వుండగా మరో అమ్మాయితో ఎఫైర్ పెట్టుకుని భార్యకి నరకం చూపిస్తాడు. ఆ తర్వాత వచ్చిన జిగర్ తాండా లోకూ భిన్నమైన పాత్రే చేశాడు. ఇలా ఒక్కోరకంగా విలనిజం ఉన్న పాత్రల్లో జీవించేశాడు. ఈ సినిమాల ప్రభావం ఆయన చుట్టాలు, ఆయన నివశించే చుట్టుపక్కల మహిళలపై బలంగా పడింది. అందుకే వారు నవీన్ చంద్ర భార్యను ఓ సారి ఆసక్తికర ప్రశ్న వేసారట..నవీన్ చంద్ర భార్య ఓర్మాని చుట్టు పక్కలవారు.. నిన్ను నీ భర్త సరిగ్గా చూసుకుంటాడా, లేదంటే నిత్యం ఏడిపిస్తూ ఉంటాడా? నువ్వేమి భయపడకు. మాకు డీజీపీ స్థాయి వాళ్లు తెలుసు. కంప్లైంట్ చేద్దాం అని అనేవారట. అప్పుడు ఓర్మా మా వారు బంగారం అంటూ కితాబిచ్చిందట. అంటే నవీన్ చంద్ర తన నటనతో ఆడియన్స్ అంతగా ఇన్వాల్స్ అయ్యేలా చేశారు. ఇక నవీన్ చంద్ర నటించిన సూపర్ హిట్ చిత్రం అందాల రాక్షసి జూన్ 13న రీరిలీజ్ కాబోతుంది. ఇందులో రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ముఖ్య పాత్రలు పోషించారు. అందమైన ప్రేమకథగా రూపొందిన ఈ చిత్రం రీరిలీజ్‌కి రెడీ అవుతున్న నేపథ్యంలో నవీన్ చంద్ర పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో అందాల రాక్షసి సినిమా టెంపుల్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నిజంగా పూనకం వచ్చిందని అన్నారు. ఆకాశం చూస్తున్నప్పుడు నేను అలా ఉండిపోయా. కట్ చెప్పట్లేదు. నిజంగానే ఆ సమయంలో పూనకం వచ్చిందని నవీన్ చంద్ర అన్నారు. ఆయన కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి.

# బన్నీతో చేయాల్సిన మైథలాజికల్ చిత్రం ఎన్టీఆర్‌తోనా..



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌లో ఒకరు. 'గుంటూరు కారం' మూవీ తర్వాత త్రివిక్రమ్ నుండి మరో సినిమా రాలేదు. ఈ సినిమా విడుదలై ఏడాదికి పైగానే అవుతుంది. అయితే త్రివిక్రమ్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా బన్నీతో మూవీ చేస్తాడని అందరు అనుకున్నారు. కాని బన్నీ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తో కలిసి క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. దీంతో త్రివిక్రమ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ని ఎవరితో చేస్తాడనే చర్చ మొదలైంది. ఆ మధ్య విక్టరీ వెంకటేష్‌తో ఓ మూవీ చేయనున్నట్టు ప్రచారం జరిగింది. ఇక ఆ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో మూవీ చేసేందుకు రెడీ అయ్యారని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం రామ్ చరణ్.. బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' మూవీ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్‌తో రామ్ చరణ్ సినిమా చేయనున్నాడని అన్నారు. కట్ చేస్తే ఇప్పుడు త్రివిక్రమ్ ఖాతాలో ఎన్టీఆర్ కూడా చేరాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్లాన్ చేసిన మైథలాజికల్ మూవీని ఇప్పుడు ఎన్టీఆర్‌తో చేయనున్నాడట. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తి కావడానికి చాలా సమయం పడుతుంది. ఆ లోపు త్రివిక్రమ్.. వెంకీ, రామ్ చరణ్‌లతో మూవీలు చేసి ఆ తర్వాతే ఈ మైథలాజికల్ ప్రాజెక్ట్ నిసెట్స్‌పైకి వెళ్లే ఛాన్స్ ఉంది. ఇలా వరుస ప్రాజెక్టులు లైనప్‌లో పెడుతున్నారు త్రివిక్రమ్. మైథలాజికల్ మూవీకి సంబంధించిన స్టోరీని ఇప్పటికే ఎన్టీఆర్‌కి వినిపించినట్లుగా ఇండస్ట్రీ వర్గాల టాక్. ఈ మైథలాజికల్ స్క్రిప్ట్ ఎన్టీఆర్‌కు కూడా కరెక్ట్‌గా సరిపోతుందని మాటల మాంత్రికుడు భావిస్తున్నారట. ఇక ఈ చిత్రానికి అనిరుథ్ సంగీతం అందించబోతున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అఫీషియల్ ప్రకటన రానుందని అంటున్నారు. 'అరవింద సమేత' తర్వాత ఎన్టీఆర్, త్రివిక్రమ్ కలిసి పని చేస్తారనే టాక్ కొంతకాలం వినిపించింది. 'గుంటూరు కారం' స్టోరీనే ఎన్టీఆర్‌తో చేయాల్సి ఉండగా, దాన్నే మహేష్ బాబుతో తీశారనే టాక్ అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరి బన్నీతో చేయాల్సిన ఈ మైథలాజికల్ ప్రాజెక్టు ఎన్టీఆర్‌తో చేస్తారనే వార్తల్లో నిజమెంత ఉందో రానున్న రోజులలో తెలుస్తుంది. మైథలాజికల్ మూవీని పురాణాల్లో ఎవరికీ తెలియని ఓ దేవుని కథ ఆధారంగా రూపొందిచనున్నారనే టాక్ నడుస్తుంది.

# ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' తెలుగు ట్రైలర్ రిలీజ్




బాలీవుడ్ నటుడు ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' 'సబ్ కా అప్న అప్న నార్మల్' అనేది ఉపశీర్షిక. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటిస్తున్నారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్ మరియు అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను తాజాగా తెలుగులో కూడా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. తన దురుసు ప్రవర్తనతో సస్పెండ్ అయిన ఒక బాస్కెట్‌బాల్ కోచ్(ఆమిర్‌ఖాన్) మళ్లీ తన విధుల్లో చేరాలంటే మనసిక వికలాంగులకి బాస్కెట్‌బాల్ ఆట నేర్పి ప్లేయర్స్‌గా తీర్చిదిద్దాలని కోర్టు షరతు పెడుతుంది. ఈ క్రమంలోనే ఆ కోచ్‌కి ఎదురైన సవాళ్లేంటి అనేది ఈ సినిమా.




# నన్ను దోచుకుందువటే వన్నెల దొరసానీ

**-నేడు సాహితీ దిగ్గజం,కవి, రచయిత, జ్ఞాన్ పీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సినారె వర్ధంతి**



సాహితీ దిగ్గజం%౫%.కవి, రచయిత, జ్ఞాన్ పీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి మనకు దూరమై నేటికీ ఏడు సంవత్సరాలు అయ్యింది. 1931 జులై 29న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హన్మాజీపేటలో పుట్టారు. తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధిబడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించాడు. అప్పట్లో తెలుగు ఒక ఐచ్ఛికాంశంగానే ఉండేది. హైదరాబాదు లోని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందాడు. ఆరంభంలో సికింద్రాబాదు లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి, అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా పని చేశాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందాడు. సింగిరెడ్డి నారాయణరెడ్డి. తెలుగు సాహితి రంగంలో ఎన్నో రచనలు, కవితలు, కథలు రాశారు సినారె. ఎన్నో వందల సినీ పాటలు సినారె కలం నుంచి జాలువారాయి. విశ్వంభర కావ్యానికి సినారెకు జ్ఞాన్ పీఠ్ అవార్డు వరించింది. 1988లో విశ్వంభర కావ్యానికి గాను ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా కూడా నియమితుడయ్యారు. తెలుగు చలన చిత్ర రంగములో ఆయన రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. విశ్వనాథ సత్యనారాయణ తరువాత జ్ఞానపీఠ పురస్కారం పొందిన తెలుగు సాహితీకారుడు ఆయనే. విశ్వంభర కావ్యానికి ఆయనకి ఈ అవార్డు లభించింది. ఆయన ప్రముఖంగా కవి అయినప్పటికీ అయన కలం నుంచి పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్రా కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు, గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు మొదలైనవి వెలువడ్డాయి. కళాశాల విద్యార్థిగా శోభ పత్రికకు సంపాదకత్వం వహించారు. రోచిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచించేవారు. సినారె కవిత తొలిసారి జనశక్తి పత్రికలో అచ్చయింది. విద్యార్థి దశలోనే ప్రహ్లద చరిత్ర, సీతాపహరణం వంటి పద్య నాటికలు, భలే శిష్యులు తదితర సాంఘిక నాటకాలు రచించాడు. 1953 లో నవ్వని పువ్వు సంగీత నృత్య నాటిక ప్రచురితమైంది. అది సి.నా.రె తొలి ప్రచురణ. వెంటనే జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వెలువడ్డాయి.సినీ కవిగా..రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఆయన పరిశోధన గ్రంథంఆధునికాంధ్ర కవిత్వము %-% సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొందింది. 1962 లో గులేబకావళి కథ చిత్రం లోని నన్ను దోచుకుందువటే వన్నెల దొరసానీ అనే పాటతో ప్రారంభించి నేటి వరకు 3500 గీతాలు రచించారు.సినారె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ,మలయాళం, ఉర్దూ, కన్నడం మొదలైన భాషల్లోకి అనువాదమయ్యాయి. ఆయనే స్వయంగా హిందీ, ఉర్దూభాషల్లో కవితలల్లారు. అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్స్,రష్యా, జపాన్, కెనడా, ఇటలీ, డెన్మార్క్, థాయ్ ల్యాండ్,సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లోవియా,ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలను సందర్శించారు. 1990లో యుగోస్లేవియాలోని స్రుగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నారు. విద్యారంగంలోనూ, పాలనా పరంగా ఎన్నో పదవులు నిర్వహించారు ఆయన. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా (1981), అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1985)గా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు (1989)గా, ఆంధ్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు (1992)గా, రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షుడిగా ఏడేళ్ళు పనిచేశారు, భారత రాష్ట్రపతి అతన్ని 1997 లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేశారు. ఆరేళ్ళపాటు సభలో అయన ప్రసంగాలు, చర్చలు, ప్రస్తావనలు అందరి మన్ననలనూ అందుకున్నాయి. 1993 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడిగా విలక్షణ కార్యక్రమాలు రూపొందించి తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడ్డారు. కొన్ని రోజుల పాటు అనారోగ్యంతో బాధపడిన నారాయణరెడ్డి హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం తుదిశ్వాస విడిచాడు.

# సినీ ఇండస్ట్రీలో 40 ఏండ్లు పూర్తిచేసుకున్న శివరాజ్ కుమార్..



దిగ్గజ నటుడు, కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 40 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనకు కన్నడ సినీ ప్రముఖులతో ఇతర భాష నటులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి కూడా శివరాజ్‌కుమార్‌కి ప్రత్యేక విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేశాడు. శివరాజ్ కుమార్ తండ్రి నటుడు రాజ్ కుమార్‌తో నాకు ప్రత్యేకమైన అనుభందం ఉంది. ఆయన నాకు తండ్రిలాంటివారు. అతను కేవలం ఒక సూపర్ స్టార్ కంటే కూడా ఒక డెమి గాడ్. అతడితో ఉన్న రిలేషన్ వలన వారి ఫ్యామిలీ నాకు కూడా కుటుంబంలాగా మారిపోయింది. అతడి కొడుకులు శివరాజ్ కుమార్, అప్పు(పూనీత్ రాజ్ కుమార్), రాఘవేంద్ర నా ఫ్యామిలీగా మారారు. అయితే రాజ్‌కుమార్ వారసుడిగా ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే సూపర్‌స్టార్‌గా ఎదిగాడు శివరాజ్ కుమార్. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అద్భుతమైన విజయాన్ని సాధించారు. నా కళ్ళ ముందే సూపర్‌స్టార్‌గా ఎలా ఎదిగాడో చూడటం నా హృదయాన్ని ఆనందంతో, గర్వంతో నింపుతుంది. ఆయన సినిమాల్లోకి వచ్చి అప్పుడే 40 పూర్తి చేసుకున్నారంటే నమ్మబుద్ధి కావట్లేదు. ఇది ఎంతో ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ మైలురాయిని చేరుకున్నందుకు నిన్ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. నువ్వు ఇలాంటి మరిన్ని విజయాలను సాధించాలని.. అభిమానులతో పాటు యువతకి మీ సినిమాలు స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460